క్లుప్తంగా

వైఎస్సార్ కంటివెలుగు పథకం పేదలకు వరం



వెంకట్రాజపురంలో కంటిపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం పేదలపాలిట వరమని, కంటికి సంబంధించిన సమస్యలపై వైద్యులను సంప్రదించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పొందాలని గణపవరం మండలం వెంకట్రాజపురం సర్పంచ్ మల్లంపల్లి సురేష్ అన్నారు. బుధవారం గ్రామ సచివాలయంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 60 ఏళ్లు నిండిన అవ్వాతాతలకు వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారంపై సీహెచ్‌వో జాలాది విల్సన్ వివరించారు. ఈ సందర్భంగా 55 మందికి కంటి పరీక్షలు చేసి, అందరికీ కళ్లజోళ్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆప్తమాలజిస్ట్ శ్రీనివాస్ తెలిపారు.

ముగిసిన హనుమద్ జయంత్యుత్సవం

గణపవరం: హనుమాన్ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గణపవరంలోని ప్రసిద్ధ సువర్చలాంజనేయస్వామి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయం వద్ద భజనలు, హనుమాన్ ఛాలీసా పారాయణ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వంకాయల వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ టాక్సీ రాజబాబు బుధవారం పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు, భక్తులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ



కాశిపాడు సచివాలయం వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: ఎండల తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ వెంట ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తీసుకెళ్లాలని వైద్యసిబ్బంది అన్నారు. బుధవారం మండలంలోని కాశిపాడులో పిప్పర పీహెచ్‌సీ సిబ్బంది ప్రజలకు, ప్రయాణికులకు, ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలలో బయటకు వెళ్లరాదని, తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తలపై తలపాగా, టోపీ, గొడుగు ధరించాలని, కాటన్ దుస్తులు ధరించాలని, తరచూ నీరు, మజ్జిగ తాగాలని సూచించారు. వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. చలివేంద్రాల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై ఆర్‌డీఓ విచారణ



శింగవరంలో విచారణ నిర్వహిస్తున్న ఆర్‌డీఓ పెంచల కిషోర్

దెందులూరు: స్పందన ఫిర్యాదుపై బుధవారం ఏలూరు ఆర్‌డీఓ పెంచల కిషోర్ విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన కట్టా జయమణి, ఇతరుల మధ్య ఉన్న మూడు సెంట్ల ఇళ్ళ స్థలం సమస్యపై ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి ఉభయుల వాదనలను విన్నారు. ఈ నెల 25న దెందులూరు తహసీల్దార్ కార్యాలయానికి రావాలని నోటీసులు జారీ చేశారు. ఆర్‌డీఓ వెంట తహశీల్దార్ ఎన్వీ నాంచారయ్య, వీఆర్‌ఓ రామచంద్రరావు ఉన్నారు.

నాగేంద్ర కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దెందులూరు: సోమవరప్పాడు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షులు చల్లపల్లి నాగేంద్ర ఆకస్మిక మరణం తనను బాధించిందని పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తనకు ఎంతో కావాల్సిన వ్యక్తి అని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్‌మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు అన్నారు. బుధవారం సోమవరప్పాడులో చల్లపల్లి నాగేంద్ర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాగేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి పార్టీపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, గ్రామ సర్పంచ్ సరిగె నాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య, నాయకులు మేకల సాంబశివరావు తదితరులున్నారు.

సమస్యలు వింటూ.. పరిష్కారం చూపుతూ

- 155 రోజుల్లో 50 గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం
- జిల్లాలో మొదటిస్థానంలో ఉంగుటూరు నియోజకవర్గం



150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసుబాబుకు కేకు తినిపిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్ (ఫైల్)



గడపగడపకు కార్యక్రమంలో తెలిపిన సమస్య మేరకు డి.గోపవరంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

గణపవరం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంగుటూరు నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికి 155 రోజులు పూర్తిచేసుకుని, జిల్లాలోనే ఉంగుటూరు ప్రథమ స్థానంలో నిలిచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఏడాది కాలంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వంనుంచి ఆయా కుటుంబాలకు అందిన వివిధ పథకాల లబ్ధిని వివరిస్తూ ఎమ్మెల్యే వాసుబాబు గడపగడపకు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ ఆరా తీయడానికి, అర్హత ఉండి పథకాలు పొందని వారిని గుర్తించి వారికి న్యాయం చేయడానికి, ప్రభుత్వ పనితీరును వివరించడానికి ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ఉంగుటూరు నియోజకవర్గం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 155వ రోజుకు చేరుకుంది. గత ఆదివారం అర్ధవరంలో 150రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్ధవరంలో ఎంపీపీ అర్ధవరం రాము ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుని గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే వాసుబాబు, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వేంద్ర వెంకటస్వామి పాల్గొన్నారు.

50 గ్రామాల్లో గడపగడపకు..

నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామాలకు ఇప్పటి వరకూ 50గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమం నూరు శాతం పూర్తికాగా, మిగిలిన గ్రామాల్లో 50 నుంచి 60 శాతం పూర్తయ్యింది. మొత్తం 2,250 వరకూ సమస్యలు ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వీటిలో 1,900 సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, డ్రైన్లు, సీసీ రోడ్లు, పైపులైన్లు వంటి సమస్యలకు ప్రతిపాదనలు చేశారు. కోటిన్నర రూపాయలతో గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు అడిగిన డ్రెయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. దాదాపు 250కి పైగా సామాజిక పింఛన్లు కావాలని అడుగగా వారందరి వివరాలను ఆన్‌లైన్ చేసి ప్రభుత్వానికి సమర్పించారు.

సీఎంఆర్‌ఎఫ్ మంజూరైంది



ఇటీవల నేను అనారోగ్యంతో గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో రెండు లక్షలు చెల్లించి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయించుకున్నాను, తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, దానిని రెండు సార్లు తిప్పి పంపారు. గడపగడపకు కార్యక్రమంలో మా ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే వాసుబాబు దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లాను. ఆయన కృషితో ఇటీవలే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1.80 లక్షలు చెక్కు రూపంలో అందజేశారు. మా ఇళ్ల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– అల్లుమోలు శ్రీనివాసరావు, బువ్వనపల్లి

ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్నాం



నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 155 రోజులు పూర్తిచేసుకోవడంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారం మరువలేనిది. ఈ కార్యక్రమం ప్రజలతో పాటు మాకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంది. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని చాలా వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం గొప్ప అనుభూతి కలిగించింది. ప్రజలతో సన్నిహితంగా ఉండే మంచి అవకాశం లభించింది. ఈ కార్యక్రమం ముగిసినా తాను ఇక ముందు కూడా ఇదే తరహాలో నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాను.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు నియోజకవర్గం

భీమడోలు ఎంపీడీవోగా పద్మావతి బాధ్యతల స్వీకరణ



సీహెచ్ పద్మావతి

భీమడోలు: భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్ పద్మావతి బుధవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పీఆర్‌ఐ సబ్ డివిజన్‌లో పరిపాలనాధికారిగా పని చేస్తున్న పద్మావతి బదిలీపై ఇక్కడకు వచ్చారు. పూర్తి అదనపు బాధ్యతలతో విధులు నిర్వహించనున్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పని చేసిన జీఎల్ఎస్‌వీ రాఘవన్ పదోన్నతిపై పాడేరు జిల్లాలోని రంపచోడవరం డీఎల్‌పీవోగా వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఉద్యోగులు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ ఎం.ముత్తయ్య, గ్రామకార్యదర్శులు ఎస్.ఠాగూర్, మురళీ, వెంకట్రావు, సూర్య పాల్గొన్నారు.

నేడు నిడమర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: నిడమర్రు గ్రామ సచివాలయం పరిధిలో గురువారం సాయంత్రం 4 గంటలనుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుబాబు హాజరై ఇప్పటి వరకూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులకు వివరిస్తారన్నారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకూ అధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తు న ప్రజా ప్రతినిధులు, వైసీపీశ్రేణులు హాజరవ్వాలని కోరారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి



భీమడోలులోని షెడ్డు నిర్వహణ తీరును పరిశీలిస్తున్న ఎంపీడీవో సీహెచ్ పద్మావతి

భీమడోలు: పంచాయతీలు చెత్త నుంచి సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి అన్నారు. భీమడోలు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పద్మావతి భీమడోలులోని మోడల్‌గా గుర్తించిన చెత్త నుంచి సంపద కేంద్రాన్ని బుధవారం సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈవోఆర్‌డీ టి.ముత్తయ్య పలు అంశాలు ఎంపీడీవోకు వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్డు నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించి పంచాయతీలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఎంపీడీవో అన్నారు. ఎస్‌డబ్ల్యూఎం షెడ్డుకు పొడి, తడి చెత్తలను వేర్వేరుగా తీసుకుని వచ్చి వివిధ దశల్లో ప్రక్రియలను చేపట్టి సంపదను పొందాలన్నారు. స్వచ్ఛతా గ్రామాలు లక్ష్యం నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రజలంతా ఉద్యోగులకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. తొలుత ఇక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

పెదపాడు: స్థానిక గండిచెరువుగట్టులోని వీరాంజనేయస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం హనుమజ్జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేసారు. దాతల సహకారంతో నిర్వహించిన అన్నదానంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, రెడ్డి సతీష్‌కుమార్, అర్చకులు పరాంకుశం చక్రధర శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ఏపూరులోని సీతారామ దాసాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతిని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. చోడే వెంకయ్య, పల్నాటి సత్యన్నారాయణ కుటుంబీకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సంక్షోభంలోనూ సంక్షేమం



ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



పల్లెనిద్రలో ప్రజలు అందించిన అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి: సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. కొప్పులవారిగూడెంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహ కల్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని, అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారును ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్య, పెదవేగి సొసైటీ అధ్యక్షులు సుబ్బారావు, పెదవేగి మండల సచివాలయ కన్వీనర్ కేసన సతీష్, ఎంపీటీసీ సభ్యులు యర్రా సలోని వెంకటరత్నం, సర్పంచ్ చలపాటి మణి సంజీవరావు, పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ కృష్ణ, వీరంకి సుబ్బారావు, బలుసు రామదాసు, బలుసు శ్రీధర్, మాదాల సుబ్బారావు, తానంకి విష్ణు, చలపాటి నాగేశ్వరరావు, బలుసు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొప్పులవారిగూడెంలో పల్లెనిద్ర

పెదవేగి: మండలంలోని కొప్పులవారిగూడెంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి బుధవారం రాత్రిపల్లె నిద్ర చేశారు. పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి, అధికారులతో మాట్లాడి తక్షణం పరిష్కరించారు.

ఆడుతూ పాడుతూ చిన్నారులకు విద్యాబుద్ధులు



పూళ్లలో చిన్నారులకు గణితంలో మెలకువలను తెలుపుతున్న రిటైర్డ్ టీచర్ బి.పరశురాములు



పెదపాడులో పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భీమడోలు: ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ చిన్నారులకు తమ దైనశైలిలో విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పదో రోజైన బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు దేశభక్తి గీతాలు, నీతి కథలు చిన్నారులకు నేర్పించారు. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు రిసోర్స్‌పర్సన్‌గా రిటైర్డ్ హెచ్‌ఎం గుల్ల సూకరాజు చిన్నారులకు దేశ భక్తి గేయాలను రాసి వాటిని రాగయుక్తంగా పాడి వినిపించి వారితో పాడించారు. హెచ్‌ఎం మండే సుధాకర్ చిన్నారులకు నీతి కథలు వివరించారు. పూళ్లలో గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్ బి.పరశురాములు చిన్నారులకు గణితంలో మెలకువలను అందించారు. యోగా నిపుణులు భావనా రుషి, కురెళ్ల కిషోర్ యోగాసనాలను నేర్పించారు. కార్యక్రమాల్లో గుండుగొలను గ్రంథపాలకురాలు జి.నాగమణి, రిసోర్స్‌పర్సన్ భవ్య, పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

పోతునూరులో..

దెందులూరు: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం పోతునూరు గ్రంథాలయంలో యోగాలో శిక్షణ ఇచ్చి మెళకువలను నేర్పించారు. గ్రంథాలయాధికారి డి.జాన్‌బాబు ఆధ్వర్యంలో యోగా శిక్షకులు కంచెర్ల కిషోర్ విద్యార్థులకు శిక్షణనిచ్చారు. తెనాలి రామకృష్ణ కథలు చెప్పి చదివించారు.

విజేతలకు బహుమతుల అందజేత

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతు అందించారు. అనంతరం చదరంగం నేర్పించారు. అనంతరం కంప్యూటర్ శిక్షణ అందించారు. మొత్తం 18మంది విద్యార్థులు ఈ ఆటల్లో పాల్గొన్నారు. వీరికి అల్పాహారం అందించామని గ్రంథపాలకుడు జి.రాంబాబు తెలిపారు.

పర్యావరణహిత జీవనశైలితో సత్ఫలితాలు



పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన అలవాట్లు చేసుకోవాలని దీంతో సత్ఫలితాలు పొందవచ్చని అటవీశాఖ లాగింగ్ డివిజన్ స్థానిక ప్రభుత్వ వెదురు, టింబర్ డిపో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు వి.భానుప్రకాష్, ఎస్.అరుణ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఏపీ అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణహిత జీవనశైలి అనే కార్యక్రమములో భాగంగా స్థానిక అటవీ శాఖ ప్రభుత్వ వెదురు, కలప డిపో సిబ్బంది బుధవారం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు మునిసిపల్ పార్క్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ క్రీడా మైదానాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే వాకింగ్, యోగ, వ్యాయామం కోసం వచ్చే ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పర్యావరణానికి అనుకూలంగా తమ రోజువారీ అలవాట్లు చేసుకోవాల్సిన అవసరం గుర్తించాలని చెప్పారు. జీవన శైలిలో వీలైన మార్పులు చేసుకోవాలన్నారు. శక్తి, నీటిని ఆదా చేయడం, ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిర్మూలన, వ్యర్థాలను తగ్గించుట, ఆరోగ్యకరమైన జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహార విధానం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం వంటి 7 నేపథ్యాలను వివరించారు. పర్యావరణహిత జీవనశైలిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అప్ ల్యాండ్‌క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు గోరింట విజయరామరాజు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహరాజు, అల్లూరి సీతారామరాజు పార్క్ వ్యాయామ ఇన్‌చార్జి అల్లూరి రామరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

దెందులూరు: మండలంలోని అలుగులగూడెం గ్రామంలో విద్యుదాఘాతానికి బుధవారం గేదె మృతి చెందింది. ఈ సంఘటనకు సంబంధించి బాధిత రైతు చెరుకు ప్రసాద్ మాట్లాడుతూ తమ గేదె నెరుసు అనితకు సంబంధించిన పొలంలో బుధవారం మధ్యాహ్నం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిందన్నారు. సంఘటనా స్థలాన్ని దెందులూరు విద్యుత్ లైన్‌మెన్ పరిశీలించారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శం

- గ్రామంలో రూ.29.59 కోట్లతో సంక్షేమ పథకాలు
- రూ.3.51 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- చేబ్రోలులో గడపగడపకు మన ప్రభుత్వం



చేబ్రోలులో సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శవంతంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసిన ప్రభుత్వాలు ఏవీ లేవన్నారు. చేబ్రోలులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్ల కాలంలో రూ.3.51 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. 4,316 మీటర్లు సీసీ రహదార్లు 1.43 కోట్ల వ్యయంతో నిర్మించామన్నారు. 1,980 మీటర్లు సీసీ డ్రైన్లు 1.20 కోట్ల వ్యయంతో నిర్మించినట్టు వాసుబాబు వివరించారు. గ్రామంలో 5 పాఠశాలలు నాడు–నేడులో రూ.88 లక్షల వ్యయంతో అభివృద్ధి చేశామన్నారు. వివిధ సంక్షేమ పథకాల్లో రూ.29.59 కోట్లు చేబ్రోలులో లబ్ధిదారులకు అందజేశామని వాసుబాబు వివరించారు.

చేబ్రోలులో భారీగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక చేబ్రోలులో భారీగా సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు అండగా నిలవాలని వాసుబాబు కోరారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, సర్పంచులు చాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి, రాయి లక్ష్మి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తం బుజ్జి, కార్యదర్శి కలిగట్ల శ్రీనివాసు, నాయకులు మనసాల కోటేశ్వరరావు, ఆకలరాజ, ఎంపీడీవో ఆంజనేయబాబు, హౌసింగ్ ఏఈ సురేష్‌బాబు, ఏపీవో మల్లేశ్వరరావు, పంచాయతీ ఈవో బొడ్డు రవికుమార్, సచివాలయ ఉద్యోగులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
63097 62918
Office mail : tpgadvt@gmail.com